# AWARENESS OF CANCER

The NSS Unit of URCE in association with the American oncology department organized an awareness program on cancer on 12th Jan 2024 at URCE to observe/witness Cancer Awareness Month. The programme began with a welcome speech by Dr. Bhargavi, Associate Professor. In her speech emphasized the importance of knowing about breast cancer, its prevention and utilization of awareness programs by women in the community and appreciated the effort of NSS Unit, URCE for organizing an awareness program. Dr. SAi Snehith Clinical oncologist explained the causes, stages, clinical features, early diagnosis and the management which was followed by a demonstration of self-breast examination using breast model.












# క్యాన్సర్ పట్ల అప్రమత్తం అవసరం:డా సాయి స్నేహిత్



**ఉంగుటూరు, ఉదయతార :** క్యాన్సర్ పట్ల అప్రమత్తంగా ఉండి ప్రాథమిక దశలోనే గుర్తించాలని అమెరికన్ అంకాలజీ నిపుణులు డాక్టర్ సిహెచ్ సాయి స్నేహిత్ అన్నారు .ఉంగుటూరు మండలం, తేలప్రోలు ఉషా రామ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో శుక్రవారం నాడు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ మొదటి దశలోనే గుర్తించితే 90శాతం వ్యాధి నయం చేయవచ్చని వివరించారు. చివరి దశలో క్యాన్సర్ గుర్తించటం వల్ల ప్రాణాంతకంగా మారుతుందని తెలిపారు. మహిళలు స్వయ పరీక్షతో రొమ్ములో గడ్డలు ఉన్న విషయం ముందుగానే గుర్తించటం మంచిదన్నారు. విద్యార్థినీ విద్యార్థులు క్యాన్సర్ పై సమాజంలో విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి ఎస్ కె వి ఎస్ ప్రసాద్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వి శ్రీహరిబాబు, డాక్టర్ భార్గవి తదితరులు పాల్గొన్నారు..

ABN ఆంధ్రజ్యోతి

# ప్రాథమిక దశలోనే కేన్సర్‌ను గుర్తించాలి

**ఉంగుటూరు, జనవరి 12 :** కేన్సర్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా వుండాలని, దీనిని ప్రాథమిక దశలోనే గుర్తిస్తే వ్యాధిని నయం చేయడం సులభమని ప్రముఖ అమెరికన్ అంకాలజీ నిపుణులు డాక్టర్ సీహెచ్ సాయి స్నేహిత్ అన్నారు. తేలప్రోలులోని ఉషా రామా ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ వలంటీర్ల ఆధ్వర్యంలో శుక్రవారం కేన్సర్ వ్యాధిపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ సాయిస్నేహిత్ మాట్లాడుతూ తొలిదశలో కేన్సర్‌ను గుర్తిస్తే 90శాతం వ్యాధి నయం చేయవచ్చని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ జీవీకేఎస్‌వీ ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వి.శ్రీహరి బాబు, భార్గవి పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ

# ఉషారామలో క్యాన్సర్‌పై అవగాహన

ఉంగుటూరు,జనవరి 12 (ప్రభన్యూస్): కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం తేలప్రోలు ఉషారామ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో శుక్రవారం క్యాన్సర్‌పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు అమెరికన్ అంకాలజీ ఆసుపత్రి వైద్య నిపుణులు డాక్టర్ సాయి స్నేహిత్ మాట్లాడుతూ మొదటి దశలో క్యాన్సర్‌ను గుర్తిస్తే 90 శాతం నయం చేయవచ్చు అన్నారు. చివరి దశలో క్యాన్సర్‌ను గుర్తించడం వల్ల అది ప్రాణాంతకంగా మారుతుందన్నారు. మహిళలు స్వీయ పరీక్షతో రొమ్ములో గడ్డలు ఉన్న సంగతి ముందుగా గుర్తించడం మంచిదన్నారు. విద్యార్థినీ,విద్యార్థులు క్యాన్సర్‌పై సమాజంలో విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జివికెఎస్‌వి ప్రసాద్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వి. శ్రీహరిబాబు,డాక్టర్ భార్గవి,అన్నీ విభాగాల ఇంజనీరింగ్ విద్యార్థులు తదతరులు పాల్గొన్నారు.

13/01/2024 | Krishna | Page : 15
Source : http://epaper.prabhanews.com/

ఈనాడు
epaper.eenadu.net

# క్యాన్సర్‌పై అప్రమత్తత అవసరం

**గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే:** క్యాన్సర్ పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ సీహెచ్ సాయిస్నేహిత్ సూచించారు. ఉంగుటూరు మండలం తేలప్రోలు ఉషారామా ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా క్యాన్సర్‌కు గల కారణాలు, వివిధ రకాల క్యాన్సర్‌లపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ప్రసాద్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. శ్రీహరిబాబు, డా. భార్గవి తదితరులు పాల్గొన్నారు.

Date : 13/01/2024 EditionName : ANDHRA PRADESH( AMARAVATI KRISHNA ) PageNo : 04